ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Tuesday , July 11, 2006 21:20 hrs IST

# డల్లాస్‌లో 'గోదావరి ' జైత్రయాత్ర



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాంటెక్స్) , టూరింగ్ టాకీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గోదావరి సినిమా జైత్రయాత్ర కార్యక్రమం ఆహ్లాదంగా జరిగింది. రాజేశ్వరి ఉదయగిరి ప్రసంగిస్తూ మహిళలను ఉదాత్తంగా, గౌరవప్రదపాత్రలలో చూపిస్తున్న ఘనత దర్శకుడు కమ్ముల శేఖరేదని అన్నారు. కుటుంబ చిత్రాలను నిర్మిస్తున్న దర్శకుడు శేఖర్ కమ్ముల తన సినీ జీవితంలో 'డాలర్‌డ్రీమ్స్', 'ఆనంద్' చిత్రాలకు అనేక అవార్డులు సాధించాడని 'టాంటెక్స్' అధ్యక్షుడు మూర్తి ములుకుట్ల తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు.

*అమెరికానుంచి భారత్‌కు...*

ప్రతి సంవత్సరం వేలాది భారతీయ యువతీ,యువకులు ఉపాధి అవకాశాల నిమిత్తం అమెరికాకు వస్తుండగా అమెరికాలో రెండు మాస్టర్ డిగ్రీలు అందుకున్న శేఖర్ కమ్ముల భారత్‌కు తిరిగివెళ్లి సినీరంగంలో ప్రవేశించి ఆదర్శవంతమైన చిత్రాలను నిర్మించడం

ప్రశంసనీయమని తోటకూర ప్రసాద్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. టాంటెక్స్ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ప్రసాద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. శేఖర్ కమ్ములను ఆయన సభకు పరిచయం చేశారు. శేఖర్ తన మొదటి చిత్రం 'డాలర్ డ్రీమ్స్'తో స్వర్ణకమలం పురస్కారాన్ని అందుకున్న విషయాన్ని సభికులకు తెలిపారు. తన ద్వితీయ చిత్రం 'ఆనంద్'తో నంది అవార్డులు సాధించిన అంశాన్ని తోటకూర వెల్లడించారు. సినీరంగంలో శేఖర్ కమ్ముల ప్రవేశం యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని తోటకూర ప్రసాద్ ఆకాంక్షించారు. తరవాత 'గోదావరి ' చిత్రంలో హీరోగా నటించిన సుమంత్‌ను ఆయన సభకు పరిచయం చేశారు.